ప్రజల చేతిలో

# ఆయుధం

www.ayudamdaily.com

The Common People's Voice

శుక్రవారం | ఆగస్టు 07, 2026 | సంపుటి : 7 | సంచిక : 60 | పేజీలు : 2

పరిపాలన భవనం నిర్మాణ పనులను

## వేగవంతం చేయాలి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న



2 లో



## ప్రధాని విదేశీ టూర్ల వ్యయం ₹550 కోట్లు

- వచ్చిన ఎఫ్‌డీఐలు ₹30 లక్షల కోట్లపైనే

**జాతీయం, ఆయుధం:** ప్రధాని మోదీకి విదేశీ ప్రయాణాల ఖర్చులకు సంబంధించి విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. 2025లో మొత్తం 23 దేశాల్లో పర్యటించగా, ఇందుకోసం రూ.187 కోట్లు ఖర్చు అయినట్లు తెలిపింది. 2021 నుంచి విదేశీ ప్రయాణాల కోసం మొత్తంగా సుమారు రూ.550 కోట్లకుపైగా ఖర్చయ్యిందని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.74 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది. ప్రధాని మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాలపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.
ఈ ఏడాదిలో ఇప్పటివరకు పీఎం చేపట్టిన విదేశీ పర్యటనల కోసం రూ.74.58 కోట్లు ఖర్చు అయ్యింది. జులై 6 నుంచి 11 వరకు ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించారు.

మిగతా2లో..

# యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు



## పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ 2007 చట్ట సవరణకు లోక్‌సభ ఆమోదం

**ఢిల్లీ, ఆయుధం:**

ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ ఎలాంటి చర్చ లేకుండానే గురువారం పలు బిల్లులను ఆమోదించింది. ముఖ్యంగా యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఛార్జీలు విధించే అధికారం బ్యాంకులకు ఇచ్చేందుకు తీసుకు వచ్చిన పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ 2007 చట్ట సవరణను లోక్‌సభ ఆమోదించింది. అనంతరం శుక్రవారానికి వాయిదాపడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అయోధ్య రామమందిరంలో కానుకల చోరీ, విద్యార్థులపై పోలీసు చర్య అంశాలపై హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విపక్షాల నినాదాలతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టకుండానే స్పీకర్ సభను మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా సభలో అదే పరిస్థితి కొనసాగింది.

**యూపీఐపై ఛార్జీలు.. బ్యాంకులకు అనుమతి!**

ఈ క్రమంలోనే UPIసహా ఇతర నోటిఫైడ్ డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు ఛార్జీలు వసూలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును విపక్షాల నినాదాల మధ్యే ఎలాంటి చర్చ లేకుండా మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించడానికి ఉద్దేశించిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ 2007' సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఇక డిజిటల్ లావాదేవీలపై బ్యాంకులతో పాటు ఇతర ఫిన్‌టెక్ సంస్థలకు ఛార్జీలు వసూలు చేసే అధికారం ఈ బిల్లు కల్పించనుంది. ఎలాంటి చర్చా లేకుండానే ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. వాయిస్ ఓటు ద్వారా లోక్‌సభలో పాస్ అయ్యింది. యూపీఐ సహా కొన్ని ఎలక్ట్రానిక్ పేమెంట్లపై మర్చంట్ డిస్కౌంట్ రేటు ను బ్యాంకులు, సర్వీసులు ప్రొవైడర్లు వసూలు చేయకుండా ఇప్పటి వరకు చట్టపరమైన నిబంధన ఉంది. ఈ బిల్లుతో ఇది తొలగనుంది. ప్రస్తుతం RTGS, NEFT ద్వారా జరిపే రియల్ టైం లావాదేవీలపై బ్యాంకులు సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. యూపీఐ లావాదేవీలకు మాత్రం మినహాయింపు ఉంది. దీన్ని తాజాగా తొలగించారు.
వినియోగదారులు, చిన్న వ్యాపారాల కోసం డిజిటల్ చెల్లింపు సేవలపై చిన్న రుసుము విధించడంతో పాటు, డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను నడిపించే బ్యాంకులు, చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్లు, పేమెంట్ ఇన్‌ఫ్రా సంస్థలకు ఆదాయాన్ని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో నిర్దిష్ట పరిమితి దాటిన యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించే అవకాశం ఉంది. ఈ ఛార్జీలు పెద్ద వ్యాపారులకే వర్తిస్తాయి. సాధారణ వినియోగదారులకు వర్తించవు.

**ట్యాక్సేషన్, చట్టసవరణ బిల్లును కూడా**

ఆ తర్వాత ట్యాక్సేషన్, ఇతర చట్టసవరణ బిల్లును కూడా లోక్‌సభ ఆమోదం తెలిపింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు భారత్‌లో ఎలక్ట్రానిక్స్ వస్తువులను ఉత్పత్తి చేయడానికి కాంట్రాక్ట్ తయారీదారుని నియమించుకునే విదేశీ కంపెనీలకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆదాయపు పన్ను మినహాయింపును ఈ బిల్లు 204041 వరకు పొడిగిస్తుంది. ఈ బిల్లులో పేర్కొన్న నిర్దిష్ట ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పర్సనల్ కంప్యూటర్లు, టాబ్లెట్‌లు, సర్వర్లు వాటి కీలక భాగాలు, అనుబంధ పరికరాలు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలకు విడిభాగాల సరఫరాకు మద్దతుగా, కస్టమ్స్ గిడ్డంగుల్లో విడిభాగాలను నిల్వ చేసి, వాటిని భారత్‌లోని కాంట్రాక్ట్ తయారీదారుకు సరఫరా చేసే విదేశీ కంపెనీలకు 204041 వరకు 15 సంవత్సరాల పాటు ఆదాయపు పన్ను (ఐటీ) మినహాయింపును ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.
ఇంకా భారతీయ డేటా (మిగతా 2 లో..)



## ఘనంగా జయశంకర్ సార్ జయంతి

**వరంగల్, ఆయుధం:** సిద్ధాంత కర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ.. తొలి మలి దశ తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహనీయులు అని కొనియాడారు. ఆయన ఆశయాలని, సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళ్ళాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఆయన తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ కార్యదర్శి పి.బుగ్గారెడ్డి, చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు. 24వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, కురుమిళ్ళ సంపత్, సందెల లాజర్ ఉన్నం శ్యామ్, గోపరాజు, కిరణ్, భూర సురేష్, అరుణ్, ప్రభు, అశోక్, చింటు, మనోజ్, సతీష్, సాందీప్ రాజు, సర్దార్ జస్వీర్ సింగ్, బజరంగ్ సింగ్, దౌడు నాగరాజ్, జన్ను శ్యామ్, బల్ల సదానందం, అరుణ, లలిత, రజిత, పాల్గొన్నారు.



## ఆచార్య జయశంకర్ ఆశయాల స్ఫూర్తిగా పనిచేయాలి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

**వరంగల్, ఆయుధం:** తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 93వ జయంతి సందర్భంగా బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా, ఎస్ఈ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, ఉప కమిషనర్లు బిర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్ బాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, అకౌంట్స్ అధికారి శివలింగం, సూపరింటెండెంట్ బాకం సంతోష్, సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

- తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం

**హనుమకొండ, ఆయుధం:** దివంగత డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని, వారి ఆశయంలో భాగమైన సామాజిక తెలంగాణ లక్ష్య దిశగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర వోపా ప్రధాన సలహాదారులు చొల్లేటి కృష్ణమాచార్యులు ప్రభుత్వాన్ని కోరారు. జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ బాలసముద్రంలోని జయశంకర్ స్మృతి వనంలో ఆయన విగ్రహానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం, విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ ఆత్మగౌరవం, నిస్వార్థ సేవ, ప్రజా చైతన్యం, ప్రాంతీయ న్యాయం, శాస్త్రీయ సామాజిక ఆలోచన వంటి విషయాలు కేవలం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి ముద్దు బిడ్డ దివంగత జయశంకర్ వేనన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య అలుగోజు సదానందం మాట్లాడుతూ జయశంకర్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని గర్వపడుతున్నానని, ఆజన్మ బ్రహ్మచారిగా సబ్బండ వర్గాలకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం దశదిశ నేర్పిన మహానుభావులు ఆచార్య జయశంకర్ అని, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ మార్గదర్శిగా ఆయన జీవితం క్రమబద్ధమైన వ్యవహారశైలి ఈనాటి యువతరానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యదర్శి, వోపా ఉమ్మడి జిల్లా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఆకోజు సురేందర్ రావు, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పానుగంటి శ్రీధర్, హనుమకొండ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజు నాగ సోమేశ్వరాచారి, విశ్రాంత పోలీస్ అధికారి రావులకొలను రామ మూర్తి, నాయకులు కొక్కొండ రాధాకృష్ణ, కొత్తగట్టు వీరబ్రహ్మచారి, రాగి రవీందర్, పెద్దోజు ప్రభాకర్, నెక్కొండ మనోజ్, బండ్లోజు కోటేశ్వరా చారి, కందుకూరి ముకుందా చారి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- 12వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు



**ములుగు, ఆయుధం:** ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, 12వ తేదీ లోపు అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్న సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ముఖ్య మంత్రి పర్యటన లో అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. పైలాన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, సమావేశ మందిరం, మంత్రివర్గ గది, అదనపు కలెక్టర్ల చాంబర్ల లో అవసరమైన అన్ని సదుపాయాలతో సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆగస్టు 12వ తేదీలోపు అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మేడారం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి హెలిప్యాడ్ ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. వీఐపీల బస కోసం ప్రత్యేక అతిథి గృహాలను సిద్ధం చేయడంతో పాటు, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకునే సందర్భంగా పూజా కార్యక్రమాలు, శేష వస్త్రాల సమర్పణ, ఆశీర్వచనాల ఏర్పాట్లు, ఆలయ పరిసరాల పరిశుభ్రత, అవసరమైన సౌకర్యాలను ముందుగానే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వైద్య శాఖ అన్ని అత్యవసర సదుపాయాలతో సిద్ధంగా ఉండాలని, అవసరమైన మందులు, వైద్య బృందాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చూడాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించి, ఆగస్టు 12వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ, స్థానిక సంస్థలు సంపత్ రావు,ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, ఎస్డిసి ప్రతాప్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషీల్ వంశీ, ఆర్డీవో కృష్ణవేణి, డిఎస్ పి రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

- హనుమకొండ ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి

**హనుమకొండ, ఆయుధం:** హనుమకొండ: జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను మరింత వేగవంతం చేయాలని భూములు కొలతల శాఖ అధికారులు, సర్వేయర్లను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో భూముల రీసర్వే పురోగతిపై భూములు కొలతలు శాఖ అధికారులు, సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లతో ఇన్చార్జి కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 9 మండలాల్లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ఎంతవరకు పూర్తయిందనే వివరాలను భూములు కొలతలు శాఖ అధికారులు, సర్వేయర్లను ఇన్చార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూముల రీ సర్వేకు రైతులు సహకరిస్తున్నారని, భూ సమస్యలు పరిష్కారం అవుతుండడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని సర్వేయర్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే 9 మండలాలలో భూముల రీ సర్వే జరుగుతున్న జిల్లాగా హనుమకొండ జిల్లాకు గుర్తింపు ఉందని, కాబట్టి రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సర్వేయర్లు భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయడంలో లైసెన్స్డ్ సర్వేయర్ల సహకారం తీసుకోవాలన్నారు. భూముల రీ సర్వే తో భూ సమస్యలు తొలగిపోతుండడంతో రైతులు సంతోషంగా ఉన్నారని, గ్రామాలలో రీ సర్వే బృందాలకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

## భూభారతి పోర్టల్ మాడ్యూల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- హనుమకొండ ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి
- భూభారతి పోర్టల్ పై జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ ప్రారంభం



**హనుమకొండ, ఆయుధం:** భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి పోర్టల్ మాడ్యూల్స్ పై జూనియర్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్.రవి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో భూభారతి పోర్టల్ ద్వారా మాడ్యూల్స్ కు సంబంధించిన అంశాలపై జిల్లాలోని 14 మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న జూనియర్ అసిస్టెంట్లను ఉద్దేశించి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన అన్ని అంశాలపై జూనియర్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన తో ఉండాలని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా శిక్షణ కార్యక్రమంలో భూభారతి పోర్టల్ కు సంబంధించిన అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి సెక్షన్ సూపరింటెండెంట్ జి. నాగరాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దేశంలో మార్పు కోసం సీపీఐ పోరాటం

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండ జిల్లాలో సిపిఐ పాదయాత్ర ప్రారంభం



2 లో



## జయశంకర్ సార్ త్యాగాలు చిరస్మరణీయం

- వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్

**వరంగల్, ఆయుధం:** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక, ఉద్యమ సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా 15వ, 16వ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గొర్రెకుంట క్రాస్ రోడ్డు లోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం, చేసిన త్యాగాలు, ప్రజల్లో చైతన్యం కల్పించిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేస్తూ, రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ యువత, విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గం, విలువలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు సంపత్, సంతోష్, 15వ డివిజన్ అధ్యక్షుడు కందుగుల అశోక్, శ్రీనివాస్, పద్మ, డెబోరా, కవిత, 15వ, 16వ డివిజన్ల నాయకులు కార్యకర్తలు, మహిళలు, యూత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- వారి ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం
- ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్, ఆయుధం:** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గందె నవీన్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు 28వ డివిజన్లోని విశ్వకర్మ వీధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విశ్వకర్మ వీధి జంక్షన్ వద్ద గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, ఆలోచనాపరుడిగా "తెలంగాణ పితామహుడు"గా పేరుగాంచారని, తన జీవితాంతం తెలంగాణ ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరచడానికి ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కనుకుంట్ల రంజిత్ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, గ్రేటర్ వరంగల్ పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి చంద్రసేన, సంఘ సభ్యులు వంగళ బ్రహ్మానందం, కందుకూరి శ్రీధర్, రాజు, సామాజికవేత్త బండ్ల సురేందర్, శివనగర్ బిజెపి మండల అధ్యక్షులు ఎండి.రఫీ, నాయకులు అకేన సాగర్, వంగల శ్రీనివాస్, చింతం మహేందర్, కూచన మహోన్నత్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన భవనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

**వరంగల్, ఆయుధం:** జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న పరిపాలన భవన పనులను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరిపాలన భవనం బ్లాక్-సీ నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న మ్యూజియం ప్రహరీ గోడ భాగాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. మ్యూజియం ప్రాంగణంలో ఉన్న శిల్పాలను పురావస్తు శాఖ ద్వారా సురక్షితంగా తగిన ప్రదేశానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోజా, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.



## బీసీ గురుకులంలో జయశంకర్ జయంతి

**పఠాన్ చెరు, ఆయుధం :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, సందర్భంగా బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాలలో గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్, జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రజల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖ లక్ష్మి, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర ఉద్యమ పోరాట యోధుడు పెద్ది

**హనుమకొండ, ఆయుధం:** మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రథమ జయంతి కార్యక్రమాన్ని గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ బాలసముద్రం నందు విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, ఉడతల సారంగపాణి పులి రజినీకాంత్ హాజరయ్యారు. మొదట పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాట యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఓరుగల్లు కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన నాయకుడని గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి, సబ్బండ వర్గాలను ఏకం చేసి ఉద్యమించిన పోరాట నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, సంకు నర్సింగ రావు, చెన్నం మధు, మేకల బాబు రావు, నాయకులు పోలపెల్లి రామ్మూర్తి, సల్వాజి రవీందర్ రావు, ఎస్కే మహమూద్, గంద్రకోట రాకేస్ యాదవ్, గొర్రె విజయ్, విజయ్ రెడ్డి, సదాంత్, సురాసి మహేష్, సౌరం రఘు, తాళ్లపెల్లి రమేష్, చందు, పుల్లయ్య, ప్రసాద్, పబ్బోజు శ్రీకాంత చారి, బరిగెల వినయ్, మూటిక రాజు యాదవ్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇస్మాయిల్, పాల్గొన్నారు.



## పెద్ది సేవలు మరువలేనివి

- మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

**వరంగల్, ఆయుధం:**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సేవకు అంకిత భావంతో పనిచేసిన నాయకుడు అని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, దిగవంత నాయకులు ఓరుగల్లు ఉద్యమ నేత & నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడు.. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడిగా ఆయనను స్మరించుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి చనిపోయారు అనేది జీర్ణించుకోలేనిదని.. వారి ఆశయాలను సాధించాలని కార్యకర్తలు ఎవ్వరు అధైర్య పడవద్దని అన్నారు. నర్సంపేట పట్టణం, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం, ప్రతి పల్లె, మున్సిపాలిటీ, అభిమానులు అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తన జీవితం మొత్తం ఉద్యమమే ఊపిరిగా ప్రజలే కుటుంబం, అని ముందుకు సాగారని గుర్తు చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పెద్ది సుదర్శన్ రెడ్డి తోనే జరిగిందని అన్నారు.

2009 నుండి తాను 17 సంవత్సరాలు పెద్ది సుదర్శన్ రెడ్డి తో ప్రయాణం చేశానని తెలిపారు. కార్యకర్తలు పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 11వ రోజు పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, మహిళా విభాగం బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



- ఏకశిలా పార్కులో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి, కమిషనర్ వెంకన్న

**హనుమకొండ, ఆయుధం:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ ఏకశిలా పార్కులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్.రవి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శేషాద్రి, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, బల్దియా సిహెచ్ఓ లాక్ష్మారెడ్డి, రెవెన్యూ మున్సిపల్, అధికారులు, వాకర్స్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మార్పు కోసం సీపీఐ పోరాటం

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండ జిల్లాలో సిపిఐ పాదయాత్ర ప్రారంభం



**కాజీపేట, ఆయుధం:** దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం ప్రారంభించిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు హనుమకొండ జిల్లాలో పాదయాత్ర ప్రారంభం అయింది. జిల్లాలోని కాజీపేట పట్టణంలో ఈ పాదయాత్రను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ పాదయాత్ర కాజీపేటలోని వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమై కాజీపేట మార్కెట్, మడికొండ నుండి ధర్మ సాగర్ మండలం రాంపూర్, పెద్ద పెండ్యాల, ధర్మ సాగర్,సాయి పేట, ముప్పారం, పీచర, వేలేరు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాకంతక పాలన కొనసాగిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో సంవత్సర కాలం పాటు కొనసాగిన రైతు ఉద్యమంతో పాటు ఇటీవల దేశ రాజధాని డిల్లీలో పెద్ద ఎత్తున జరిగిన విద్యార్థి, యువజనుల ఆందోళననే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని, సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని అన్నారు. ఆగస్టు 6 నుండి ప్రారంభమైన ఈ దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కానుందని తెలిపారు. రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారని,స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడంలో విఫలమయ్యారని, రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని అన్నారు. మోదీ పాలనలో పెరుగుతున్న నియంతృత్వ ధోరణులలో భాగంగా రాజకీయ వ్యతిరేకులను అణచివేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను క్రమంగా నిర్వీర్యం చేయడం జరుగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా జరుగుతున్న సిపిఐ పోరు యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, ఎన్.అశోక్ స్టాలిన్, బత్తిన సదానందం, ఉట్కూరి రాములు, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ఏశబోయిన శ్రీనివాస్, కొట్టె వెంకటేశ్, శనిగరపు రాజ్ కుమార్, రాసమల్ల దీనా, గుంటి రాజేందర్, ప్రజానాట్యమండలి నాయకులు రొంటాల శ్యామ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, మాలోతు మంగ, మమత, కుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కంచ సమతకు పలువురి అభినందనలు

**వరంగల్, ఆయుధం:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అందజేసే ప్రతిష్టాత్మక "కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డు"కు వరంగల్ నగర ఉరుసు కురుమవాడ ప్రాంతానికి చెందిన కంచ సమత చేనేత కళాకారుల అవార్డుకు ఎంపికయ్యారు. కాగా, అవార్డుకు ఎంపిక కావడం పట్ల జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహ రాములు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ రాములు మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ఉరుసు కురుమవాడ ప్రాంతానికి చెందిన కంచ సమత తండ్రి నర్సింగ్ రావు దగ్గర చిన్ననాటి నుండి ఈ నేర్చుకొని ఈ అవార్డుకు ఎంపిక కావడం కురుమ కులానికే గర్వకారణమని అన్నారు. సమతకు వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్ ముదిగిరి ఓదెలు, అన్న రాజు, నరిగే శ్రీను, దయ్యాల వీరేశం, పలువురు సమతకు అభినందనలు తెలిపారు.



## ప్రధాని విదేశీ టూర్ల వ్యయం రూ.550 కోట్లు

(మొదటి పేజీ తరువాయి..)

విదేశీ పర్యటనల కోసం గతేడాది (2025లో) రూ.187 కోట్లు, 2024లో రూ.109 కోట్లు, 2023లో రూ.93 కోట్లు, 2022లో రూ.55 కోట్లు, 2021లో రూ.36 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం వెల్లడించింది.

గతేడాది (2025) మొత్తంగా 23 దేశాల్లో పర్యటించారు. ఫ్రాన్స్ (రూ.25 కోట్లు), అమెరికా (రూ.16 కోట్లు), సౌదీ అరేబియా (రూ.15 కోట్లు), బ్రెజిల్ (రూ.17 కోట్లు), చైనా (రూ.10 కోట్లు), బ్రిటన్ (రూ.9 కోట్లు) తదితర దేశాల్లో ప్రధాని మోదీ అధికారిక పర్యటనలు చేశారు. మారిషస్, థాయ్‌లాండ్, శ్రీలంక, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా, మాల్దీవులు, జపాన్, భూటాన్, దక్షిణాఫ్రికా, జోర్డాన్, ఒమన్, ఇథియోపియా దేశాల్లోనూ ప్రధాని మోదీ పర్యటించారు.

## యూపీఐ పేమెంట్స్‌కు చార్జీలు

(మొదటి పేజీ తరువాయి..)

సెంటర్లను ఉపయోగించే విదేశీ క్లౌడ్ కంపెనీలకు ఉన్న అనుమతి, నోటిఫికేషన్ అవసరాలను కూడా ఈ బిల్లు తొలగిస్తుంది. భారతీయ డేటా సెంటర్లను కేవలం ప్రత్యక్ష యాజమాన్యం కింద కాకుండా, లీజు ప్రాతిపదికన నిర్వహించాలని కూడా ఇది ప్రతిపాదిస్తోంది. ప్రపంచ పెట్టుబడులు, తయారీ, వ్యాపారాలు భారతదేశానికి వచ్చి స్థిరపడటానికి మరింత ఆకర్షణీయమైన ప్రదేశంగా మార్చడమే ఈ బిల్లులోని ప్రతిపాదనల ఏకైక లక్ష్యమని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ఆమోదం పొందిన ఏడో బిల్లు ఇది. అయితే, ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం పొందిన ఐదో బిల్లు ఇది. పేపర్ లీక్ నిరోధక చట్టాన్ని సవరించే బిల్లుపై సభ 10 గంటల పాటు చర్చించి ఆమోదించింది. అటు జాతీయ గేయం 'వందేమాతరం'ను అవమానించడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించే బిల్లుపై ఇద్దరు సభ్యులు పాల్గొనగా, దానిపై క్లుప్తంగా చర్చ జరిగిన తర్వాత ఆమోదించింది.

## ఎల్ఐసీ.. లాభం రూ.13,492 కోట్లు

**ఢిల్లీ, ఆయుధం:**


ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.13,492 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.10,987 కోట్ల నికర లాభంతో పోలిస్తే 23 శాతం వృద్ధి నమోదైంది. ఎల్ఐసీ మొత్తం ఆదాయం రూ.2,37,848 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే సమయంలో రూ.2.22 లక్షల కోట్లుగా ఉన్నట్లు ఎల్ఐసీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.

సమీక్షిస్తున్న త్రైమాసికంలో తొలి ఏడాది ప్రీమియంలు వసూళ్లు రూ.7,525 కోట్ల నుంచి రూ.9217 కోట్లకు పెరిగాయని ఎల్ఐసీ తెలిపింది. రెన్యువల్ ప్రీమియం వసూళ్లు రూ.59,885 కోట్ల నుంచి రూ.61,833 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. సింగిల్ ప్రీమియం ద్వారా రూ.56,369 కోట్లు వసూలైనట్లు తెలిపింది. మొత్తం ఖర్చులు రూ.2.11 లక్షల కోట్ల నుంచి రూ.2.25 లక్షల కోట్లకు పెరిగినట్లు ఎల్ఐసీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. తొలి త్రైమాసికంలో వ్యక్తిగత సెగ్మెంట్‌లో 31.02 లక్షల పాలసీలు విక్రయించినట్లు ఎల్ఐసీ తెలిపింది. లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెట్‌లో తొలి ఏడాది ప్రీమియం ఆదాయం విషయంలో ఎల్ఐసీ 60.1 శాతం మార్కెట్ వాటాతో అగ్రగామిగా ఉందని కంపెనీ సీఈఓ, ఎండీ ఆర్ దొరైస్వామి వెల్లడించారు.




## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**వరంగల్, ఆయుధం:** గోల్డెన్‌ఓక్ స్కూల్ శివనగర్, వరంగల్ విద్యార్థులు క్రీడా రంగంలో విశేష ప్రతిభను ప్రదర్శించారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జావెలిన్ త్రో విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన సోహెల్, సుప్రియలు అండర్ 16, అభినవ్ సాయి, కృషువల్ అండర్ 14 విభాగంలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ గంట రవి కుమార్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు క్రీడా రంగంలో సాధించిన ఈ విజయాలు పాఠశాలకు గర్వకారణం. రాష్ట్ర స్థాయిలో కూడా వారు ప్రతిభను చాటుతారని ఆశిస్తున్నాము" అని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సి.రణధీర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సృజన, వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రణయ్ ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీలలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.



Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695